ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

బెయిల్‌పై విడుదలై వచ్చిన ఎమ్మెల్సీ కవితను అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయం గెలిచిందన్నారు. – అంబర్‌పేట

నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్

ఏ తప్పు చేయకున్నా రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేసినా చివరకు న్యాయం గెలిచిందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా గురువారం ముఠా జయసింహ మర్యాదపూర్వకంగా కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. –చిక్కడపల్లి

ప్రతిభకు క్రీడలు దోహదపడుతాయి

ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య

కాచిగూడ,ఆగస్టు 29: క్రీడలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, వాటిని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య సూచించారు. ధ్యాన్‌చంద్ జయంతిని సందర్భంగా కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ క్రీడోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ నర్సయ్య హాజరై క్రీడలను ప్రారంభించి, మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే చదువుకు సార్థకత ఏర్పడుతుందని సూచించారు. విద్యార్థులు క్రీడారంగంలో ప్రణాళికాబద్ధంగా సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు.యువతలో ఉన్న ప్రతిభను నిరూపించాడానికి క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యకమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి,సీనియర్ లెక్చరర్స్ వి.ప్రసాద్‌రావు, గీత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, రామ్మోహన్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రోఫీని అందజేస్తున్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య

కార్పొరేట్‌కు దీటుగా దంత వైద్య సేవలు

ఉస్మానియా డెంటల్ కళాశాల, వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ యాదవ్

సుల్తాన్‌బజార్,ఆగస్టు 29: దంత రోగులకు కార్పొరేట్‌కు దీటుగా మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తునట్లు ఉస్మానియా డెంటల్ కళాశాల, వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు దంత కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈహెచ్ఎస్ స్కీం ఇన్‌చార్జి డాక్టర్ హర్షియా, డాక్టర్‌లు శ్రీధర్‌రెడ్డి,సిరాజుద్దీన్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అన్వేష్‌కుమార్,స్టాఫ్ నర్సులు వివిధ విభాగాల వైద్య సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

డాక్టర్ ఎస్ఎస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఈహెచ్ఎస్ స్కీం ఇన్‌చార్జి డాక్టర్ హర్షియా, వైద్యులు

బతుకమ్మకుంటలో వర్షపునీరు రివర్స్ సమస్యకు పరిష్కారం

అంబర్‌పేట, ఆగస్టు 29: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట సాయి కాంప్లెక్స్ వద్ద వర్షపునీరు, డ్రైనేజీ కలిసి రివర్స్ వస్తున్నాయి. కొన్ని రోజులుగా ఈ సమస్య నెలకొంది. ఈ విషయాన్ని బస్తీ వాసులు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో కార్పొరేటర్ సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు గురువారం తిలక్‌నగర్ సర్కిల్ వద్ద పనులు ప్రారంభించగా కార్పొరేటర్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.బాలరాజు, శేఖర్, టి. రమేష్, హెచ్ఎంటీ రమేష్ పాల్గొన్నారు.

తిలక్‌నగర్ సర్కిల్ వద్ద డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

ఓటర్ల సవరణపై పార్టీల నాయకులతో సమీక్ష

మెహిదీపట్నం ఆగస్టు 29: ఓటర్ల సవరణపై గురువారం జీహెచ్ఎంసీ సర్కిల్ 13 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ అధికారి డి. శశిరేఖ రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఓటర్లలిస్టు, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.సెప్టెంబర్ 1 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వివరాలను పరిశీలించడం,సవరణ ,నమోదును చేపడతారని ఈ సందర్భంగా శశిరేఖ పేర్కొన్నారు.ఈ సమావేశంలో కార్వాన్ నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణపై వివిధ పార్టీల నాయకులతో చర్చిస్తున్న డిప్యూటీ కమిషనర్ అధికారి డి. శశిరేఖ

భజన భారతి ఆధ్వర్యంలో భజన పోటీలు

కార్వాన్, ఆగస్టు 29 : వినాయక చవితిని పురస్కరించుకొని భజన భారతి ఆధ్వర్యంలో భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, భజన భారతి సంయుక్తాధ్వర్యంలో ఈ ఏడాది 31వ భజన పోటీలు ఉండునట్లు తెలిపారు. కార్వాన్ కేంద్రంలో సెప్టెంబర్ 1న రాంసింగ్‌పురాలోని బీకే భవన్ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి భజన పోటీలు ప్రారంభమవుతాయి. పూర్తి వివరాలకు జె. మధుసుదన్–9398822069, సందుగారు శ్రీనివాస్ 9493967399లలో సంప్రదించాలని భజన భారతి ప్రతినిధులు తెలిపారు. మొత్తం నాలుగు విభాగాలుగా పోటీలు ఉంటాయి. 1. పురుషులు, 2. మహిళలు, చిన్నారులు (3–8 సంవత్సరాలు), 4. గానం– నృత్యంతో బృందం (ఉదా.. కోలాటం లేదా చెక్క భజన) గా ఉంటాయి.

నిబంధనలు....

ఈ భజన పోటీలలో పాల్గొనే బృందంలో

- కనీసం 5 నుంచి 20 మంది సభ్యులు ఉండాలి.
- భజన బృందాలు తమతమ వాయిద్యాలను తీసుకొచ్చుకోవాలి
- ప్రతి బృందానికి 10 నిమిషాల సమయం కేటాయిస్తారు.
- భజన పోటీలో తెలుగు, హిందీ భక్తి గీతాలు మాత్రమే పాడాలి.

అలరించిన సినీ సంగీత విభావరి

కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో సినీ దర్శకుల స్వరమాలిక శీర్షికతో త్యాగరాయ గానసభలో గురువారం నిర్వహించిన సినీ సంగీత విభావరి స్రోతలను అలరించింది. గాయనీ, గాయకులు రామలక్ష్మి, శారద సాయి, వెంకన్నబాబు, ఉమాసింధు, కుమార్‌లు ఆలపించిన మధురగీతాలు రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త వోలేటి పార్వతీశం ముఖ్యఅతిథి పాల్గొని గాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శ్రీనాథరావు, జి.ఉమాదేవి, కోటేశ్వర్‌రావు, శంతన్‌కుమార్, బ్రహ్మానందం, పరందామన్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఆగస్టు 29:

రేపు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన

ముషీరాబాద్, ఆగస్టు 29: రాంనగర్ ఆర్యవైశ్య సంఘం, వాసవీ కన్యకా పరమేశ్వరీ ఫామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31 రాంనగర్ జెమినీ కాలనీ పోచమ్మ దేవాలయం అమ్మ వారి కుంకుమార్చన, అభిషేకము నిర్వహించనున్నట్లు సంఘాల ప్రతినిధులు వెనిశెట్టి సుధాకర్ గుప్త, నేతి సత్యనారాయణ, చంద్రా ప్రశాశ్, ఎర్రం శేఖర్, ఎర్రం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాంపల్లి కోర్టులో ముగిసిన ఉచిత వైద్య శిబిరం

జిల్లా జడ్జి రమేష్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతంగా ముగిసింది. నాంపల్లి కోర్టుల ఇంచార్జి, జిల్లా జడ్జి రమేష్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్యులు జడ్జికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందించారు. న్యాయవాదులకు ఉచిత గుండె సంబంధ పరీక్షలను నిర్వహించి వైద్యులు పలు సూచనలు చేశారు. ఎముకల, గుండె సంబంధింత ప్రత్యేక వైద్యులు 2–డీ ఎకో, కోలెస్ట్రాల్, షూగర్ టెస్టులను చేసి న్యాయవాదులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు వివరించారు. వైద్య శిబిరంలో మహిళా న్యాయవాదులతో పాటు సిబ్బంది ఉచిత చికిత్సలను పొందారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి లడ్డాతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కాచిగూడ,ఆగస్టు 29:ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న విద్యా సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.గురువారం బర్కత్‌పుర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నారాయణ,శ్రీ చైతన్య,రిసోనేన్స్,శ్రీ గాయత్రి లాంటి విద్యా సంస్తలు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయని ఆయా విద్యా సంస్థలపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి ఎక్స్‌ప్లోర్ అంశంపై రెండు రోజుల సదస్సులు

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 29: అమృత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆగస్టు 31 సెప్టెంబర్ 1న మోతినగర్‌లో గల ఐఆర్ఏ స్టూడియోలో శ్రుతి గోపాల్(బెంగళూరు) నేతృత్వంలో ఎక్స్‌ప్లోర్(అభినయం) అనే అంశంపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు వ్యవస్థాకులు రాజేష్ పగడాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులు పాటు జరగనున్న ఈ సదస్సులో పాల్గొననున్న 50మంది ఔత్సాహిక కళాకారులకు అభినయం అనే అంశంపై ఉస్తాద్‌బిస్మిల్లాఖాన్ యువ పురస్కారగ్రహీత, కూచిపూడి నృత్య గురువు సరేంద్రనాథ్ మురుమళ్ళ పాల్గొని పలు అంశాలపై లోతైన విశ్లేషణాత్మక అభినయంతో కూడిన ప్రసంగాలతో వివరిస్తారని వెల్లడించారు.

దూరవిద్య కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

సుల్తాన్‌బజార్,ఆగస్టు 29: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అందరికీ నాణ్యమైన విద్య లభిస్తుందని నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్,ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని అన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకా ం,బీఎస్సీ కోర్సుల్లో,పీజీలో ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ,బీఎల్ఎస్ఐఎస్సీ,ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ఈ నెల 31 తేదిలోగా ఆసక్తి గల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలన్నారు. ఓపెన్ వర్సిటీలో ప్రవేశాలు పొందాలనుకునే ఆసక్తి ఉన్న అభ్యర్థులు www.braouonline.in: లేదా www.braou.ac.inలో పూర్తి సమా చారంతో పాటు ప్రవేశాలు పొందవచ్చని ఆయన వివరించారు.

5న అంబర్‌పేటలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

అంబర్‌పేట, ఆగస్టు 29: అంబర్‌పేట గౌడ సంఘం భవనంలో సెప్టెంబర్ 5న గురువారం తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లపట్ల రమేష్‌గౌడ్, రంగా జగన్నాథ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి పంజాల మేఘనాథ్‌గౌడ్ తదితరులు మాజీ కార్పొరేటర్ నేమూరి సాంబశివగౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ఆవిష్కరణను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, ఆత్మీయ అతిథులుగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ మంత్రి టి.పద్మారావుగౌడ్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ పలువురు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మెహిదీపట్నం ఆగస్టు 29 : ప్రజలు పండుగలను కలిసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని గోల్కొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.సైదులు అన్నారు. గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో మైత్రీ,పీస్ కమిటీ సభ్యులతో పోలీసులు గురువారం సమావేశం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండటంతో పండుగల నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి ఇన్‌స్పెక్టర్ సైదులు సభ్యులకు వివరించారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించి పండుగలను విజయవంతంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ సమావేశంలో మైత్రీ,పీస్ కమిటీ నాయకులు జైనుల్లా బెదిన్ ఆబేద్,పరమానందం, అక్బర్, వినాయక దయానంద్ పాల్గొన్నారు.

బజార్‌ఘాట్‌లో మల్లయోధుడికి సన్మానం

నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ బజార్‌ఘాట్‌కు చెందిన సయ్యద్ అబ్దుర్ రహమాన్ కిషన్‌బాగ్‌లో జరిగిన ఖాన్ ముజీబ్ ఖాన్ కేసరి కుస్తీ పోటీలలో 77 కిలోల విభాగంలో గెలుపొందడంతో గురువారం ఆసిఫ్‌నగర్,మల్లేపల్లి ప్రాంతాలకు చెందిన పహిల్వాన్‌లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అన్వర్,సయ్యద్ యాసిన్,సయ్యద్ హబీబుల్లా,వసీఉల్లాఖాన్,సయ్యద్ మహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్లయోధుడు సయ్యద్ అబ్దుర్ రహమాన్‌కు గదను బహూకరించారు. – మెహిదీపట్నం ఆగస్టు 29

గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్(ఎస్సీఏఆర్‌డీబీ) ప్రధాన కార్యాలయంలో జరిగిన 175వ నేషనల్ కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలెప్‌మెంట్ బ్యాంక్స్ ఫెడరేషన్ వార్షిక మహాజన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ చైర్మన్ డోలర్ వి కొటేచ సన్మానించారు. సుల్తాన్ బజార్

మొదటి సారి అజా(నమాజ్)

కాంపిటీషన్ పోటీలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ ఖురాన్ ఖాలీ మౌ లానా డాక్టర్ ననీరుద్దీన్,ఫౌండేషన్ డైరెక్టర్‌లు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 29: ఎంఎన్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న దక్షిణ భారతదేశంలో మొదటిసారి మజీదులలో నిర్వహించే అజా(ప్రత్యేక ప్రార్థన)ల కాంపిటీషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మహమ్మద్ నజీరుద్దీన్ పేర్కొన్నారు.ఈ మేరకు గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఫౌండేషన్ డైరెక్టర్‌లు జహీరుద్దీన్, అతాఖీ సిద్దిఖీ,ముఫ్తీ తజముల్లా, మహ్మద్ ఖలీల్ సలాహుద్దీన్, మోహిఉద్దీన్ షరీఫ్‌లతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర,తమిళనాడు,కర్ణాటక,కేరళ రాష్ట్రాలకు చెందిన మౌజన్లు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆన్‌లైన్‌లో జరుగతాయని వివరించారు. సెప్టెంబర్ 13న బెంగళూరు హైవే,బాలానగర్‌లోని మజీద్ ఏ హసన్‌లో ఉదయం 9 నుంచి రాత్రి వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలను రెండు గ్రూపులుగా విభజించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్‌లో 5 ఏండ్ల నుండి 15 ఏండ్ల వరకు, సీనియర్ గ్రూప్‌లో 16 నుండి 35 ఏండ్ల వయస్సు వారికి మాత్రమే ఈ పోటీలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు.ఈ పోటీలలో మజీదులలోని మౌజన్‌లే కాకుండా ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గలవారు సెప్టెంబర్ 6లోగా 6302 845202 వాట్సప్ నెంబర్‌కు తమ పూర్తి ఆజాన్ వీడియోను పంపాలని కోరారు. ఈ పోటీలలో ప్రథమ విజేతకు రూ. 50 వేలు, ద్వితీయ విజేతకు రూ. 25 వేలు,తృతీయ విజేతకు రూ.15 వేలతో పాటు మిగిలిన పది మందికి 5 వేల కన్సోలేషన్ బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మల్లేపల్లిలో అభివృద్ధి

పనులు చేపట్టాలి

మెహిదీపట్నం ఆగస్టు 29: ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని వెంటనే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్ కోరారు. గురువారం ఆయన ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని కలిసి సమస్యలను వివరించారు. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తి కావడం లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని కోరారు.

పద్యగ్రంథాలు ఆవిష్కరణ

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 29: నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ మాదిరాజు బ్రహ్మానందరావు రచించిన 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' పద్య మౌక్తిక గ్రంథం, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఆచార్య ఫణీంద్ర రచించిన శ్రీ సీతారామ కథోత్సహ తారావళి పద్యకృతి గ్రంథం ఆవిష్కరణ సభ సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో గురువారం జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్య అతిథిగా హాజరై గ్రంథాలను ఆవిష్కరించి రచయితల శైలిని తన ప్రసంగంలో ప్రశంసించారు. ఖజాన, లెక్కల శాఖ ఉపసంచాలకులు జి. వసుంధర, ప్రముఖ కవి తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్, నవ్య సాహితీ సమితి అధ్యక్షులు వేమరాజు విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి యం. లక్ష్మీమానస తదితరులు పాల్గొన్నారు.

'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' పద్య మౌక్తిక గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

భగవద్గీత జీవనగీతం కావాలి

రవీంద్రభారతి, ఆగస్టు 29: భగవద్గీత మరణ గీతం కాకుండా జీవన గీతం కావాలని ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఇంటో పెట్టుకొని చదవాలని కొల్లూరు పవన్ అన్నారు.గురువారం రవీంద్ర భారతిలోని మెయిన్ హాల్‌లో గీతాఫౌండేషన్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతా ఫౌండేషన్ చైర్మన్ బైలూర్ యోగేష్ ప్రభు సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లూరు పవన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి గీతా ఫౌండేషన్ వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ భగవద్గీత మరణ గీతం కాకుండా జీవన గీతం కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటో భగవద్గీతను పెట్టుకొని పిల్లలకు చదివించాలని ఆయన చెప్పారు.సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామర్ల వెంకటేశ్వరావు, జనార్దన్ కామాత్, జ్యోతి నాయక్, ప్రజ్ఞారాజు,శ్రీనివాస్‌యాదవ్, గంట మనోహర్‌రెడ్డి తెలుగు చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ నిర్వహణలో నిర్వహించారు.

తెలంగాణ పీఆర్టీయూ ఉద్యోగుల

సమస్యలు పరిష్కరించాలి

అబిడ్స్, ఆగస్టు 29: ప్రొగ్రెసివ్ రికగ్నయిజ్డ్ గురుకుల్ టీచర్స్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రతినిధులు గురువారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూట్స్ సొసైటీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీఆర్జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డిల అధ్యక్షతన వారి సమస్యలను సంబంధిత కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 317 జీఓకు సంబంధించి.. అదేవిధంగా భార్యాభర్తల మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌ల గురించి ప్రభుత్వం నుండి నియామవళి వచ్చిన అనంతరం చేపడతామని అధికారులు చెప్పినట్లు నాయకులు తెలిపారు. హిందీ పోస్ట్ విషయంలో ప్రతి పాఠశాలకు రెండు హిందీ పోస్టులను 1 పీజీటీ, 1 లేదా 2 టీజీటీలు పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.పార్ట్ టైం టీచర్ల వేతనాలకు సంబంధించిన ఫైల్ సీఎం కార్యాలయంలో ఉందని త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్జీటీఏ ఉపాధ్యక్షులు వేణు ప్రసాద్, పీఆర్టీయూ రాష్ట్ర ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

రాగ రాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గురువారం సినీ గీత కదంబం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది. ప్రముఖ గాయని రమణ కుమారి, శశి రేఖ, మల్లాది ఉష, సుబ్రహ్మణ్యం, దినకర్, కమలాకర రావు, ప్రభుకుమార్, రామ్‌కుమార్ ఆలపించిన జానకి, సుశీల మధుర గీతాలు రంజింప చేశాయి. – ముషీరాబాద్

ఉచిత వివాహ పరిచయ వేదికను

సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ,ఆగస్టు 29: మానవత హృదయంతో యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి పిలుపునిచ్చారు. గురువారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న చింతల్‌లోని సాయికాలనీ, అభయ ఆంజనేయ,పోచమ్మ దేవాలయాల ప్రాంగణం..... అదే విధంగా సెప్టెంబర్ 1న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వరంగల్ జిల్లాలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం,భద్రకాళి టెంపుల్ రోడ్డులో ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఉచిత వివాహ పరిచయ వేదికలో తెలంగాణ,ఏపీ,ఇతర రాష్ట్రాల యువతీ యువకులు పాల్గొని వివాహ సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. వివరాల కోసం 9848199744లో సంప్రదించాలన్నారు.

సంక్షోభంలో ప్రభుత్వ విద్యారంగం

చిక్కడపల్లి,ఆగస్టు 29: దేశంలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వి.పి సాను అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ వర్క్ షాప్‌ను గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన వర్క్‌